సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా రాధారుక్మిణి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 17: అశ్వారావుపేట ప్రభుత్వ సామజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా రాధారుక్మిణి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 14న నమస్తే తెలంగాణలో ప్రచురితమైన 'పేటలో ఒకే బెడ్‌పై ఇద్దరికి చికిత్స' అనే కథనానికి స్పందించిన కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఆదేశాల మేరకు డీసీహెచ్ఎస్ రవిబాబు సూపరింటెండెంట్‌తో పాటు ఇద్దరు వైద్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు వైద్య సిబ్బందిని కూడా నియమిస్తారని సూపరింటెండెంట్ రాధా రుక్మిణి తెలిపారు.

వ్యవసాయ అధికారిగా శివరామప్రసాద్

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 17: అశ్వారావుపేట వ్యవసాయ అధికారిగా శివరామకృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏవో నవీన్ బదిలీపై ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్యాలయానికి బదిలీ అయ్యారు. చర్ల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 17: అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌ను పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో సిబ్బంది కఠినంగా వ్యవహరించాలన్నారు. సామాన్య ప్రజానికానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. పోలీస్ క్వార్టర్స్, సీఐ, ఎస్సై క్వార్టర్స్‌ను పరిశీలించారు. డీఎస్పీతో పాటు సీఐ కరుణాకర్, ఎస్సై శివరామకృష్ణ సిబ్బంది ఉన్నారు.

కొత్తగూడెం ఎడ్యుకేషన్: నిరసన తెలుపుతున్న వైద్యులు, భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన, సారపాక: కొవ్వొత్తుల ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, అన్నపురెడ్డిపల్లి: నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

మణుగూరు: పట్టణంలో ర్యాలీ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

వైద్యుల నిరసన

కోల్‌కతాలో వైద్య విద్యార్థిని హత్యాచారంపై వైద్యులు భగ్గుమన్నారు. అక్కడి దారుణాన్ని ఖండిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు 24 గంటలపాటు సాధారణ వైద్య సేవలను నిలిపివేశారు. కేవలం అత్యవసర వైద్య సేవలను మాత్రమే అందించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కొత్తగూడెం ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించి, సర్వజన ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. హంతకులను కఠినంగా శిక్షించాలని, వైద్యులకు-సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోని వైద్యులు-సిబ్బంది కూడా ఓపీ సేవలను నిలిపివేశారు.

- నమస్తే నెట్‌వర్క్

కరకగూడెం: నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చర్ల: నిరసన తెలుపుతున్న చర్ల పీహెచ్‌సీ సిబ్బంది, దుమ్ముగూడెం: పీహెచ్‌సీ వద్ద వైద్యసిబ్బంది, సారపాక: మోరంపల్లిబంజర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, అశ్వాపురంలో నిరసన ర్యాలీ..

అశ్వారావుపేట రూరల్: నల్లబ్యాడ్జిలతో సిబ్బంది, అశ్వారావుపేట టౌన్: కొవ్వొత్తుల ర్యాలీలో విద్యార్థులు, చండ్రుగొండ: పీహెచ్‌సీ ఎదుట, పాల్వంచ: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాస్‌లైన్ నాయకులు

బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 17: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు ప్రసాదాచార్యులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా స్వామి వారి కల్యాణం జరిపించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి

ఆళ్లపల్లి,ఆగస్టు 17: మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కరం దిశగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలో పర్యటించారు. తొలుత పీహెచ్‌సీని పరిశీలించి పీహెచ్‌సీ సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు సేవలందించాలన్నారు. ఆళ్ళపల్లి రైతువేదికలో 17మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. అనంతరం మండలంలోని పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఆళ్ళపల్లి,అనంతోగు,రాయిపాడు గ్రామాల్లో అధికారులు, ప్రజలతో కలిసి సమీక్ష, సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శకుంతల, ఎంపీడీవో శ్రీను, ఎంపీవో శ్రీనివాస్, డీటీ అనూష, ఆర్ఐలు రామయ్య, బుల్లిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య, నాయకులు పడిగ సమ్మయ్య, అతహార్, శ్రీకాంత్, శేఖర్, సుధాకర్, వీరభద్రచారి, భారత్, రవికాంత్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం

కేవోసీ లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

టేకులపల్లి, ఆగస్టు 17: ఇల్లలోకి దుమ్ము రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ దాస్‌తండా గ్రామస్తులు శనివారం కేవోసీ లారీలు, టిప్పర్లను అడ్డుకున్నారు. దాస్‌తండా గ్రామం మీదుగా కోయగూడెం ఉపరితల గనికి లారీలు, టిప్పర్లు ప్రతి రోజు తిరుగుతుంటాయి. రేగులతండా నుంచి దాస్‌తండా వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి సంవత్సరం పూర్తయినా పనులు పూర్తి కాక పోవడంతో రోడ్డుపై దుమ్ము ధూళి ఇండ్లలలోకి వస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నామని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు గ్రామస్తులతో మాట్లాడి దుమ్ము నివారణ చర్యలు తీసుకుటామని తెలిపారు. దీనిపై పీఆర్ ఏఈని వివరణ కోరగా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పనులు నిలిచిపోయాయని, టెండర్ రద్దు చేసి రీ టెండర్ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

విద్యార్థులకు వర్క్‌షీట్లు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 17: స్థానిక ఆనంద ఖని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో వర్క్ షీట్లను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు, వారు ఇంటి వద్ద పూర్తిచేసేందుకు వర్క్ షీట్లు రూపొందించినట్లు చెప్పారు. ఈ షీట్లను ప్రయోగాత్మకంగా కొన్ని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో మాత్రమే 20 రోజులపాటు ఇస్తామని, ఫలితాలు బాగున్నట్లయితే జిల్లావ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. డీఈవో వెంకటేశ్వరాచారి, మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజ శేఖర్ పాల్గొన్నారు.

ఏజెన్సీ మండలాలకు నీళ్లు ఇవ్వాలి

ఆళ్లపల్లి, ఆగస్టు 17: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా డిమాండ్ చేశారు. శనివారం ఆళ్లపల్లిలో సీపీఐ జిల్లా మండల కార్యదర్శి గోగ్గెల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య, నాయకులు ఇమ్మానేలు,రమేశ్, పగడయ్య, రహీం, హనుమంతరావు, లాజర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

చండ్రుగొండ, ఆగస్టు 17: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు పెంచాలని అంగన్‌వాడీల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ సీతామహాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చండ్రుగొండలో ప్రాజెక్టు సమావేశంలో ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించిందన్నారు. అనంతరం సీడీపీవో సలోమిని సన్మానించారు. సమావేశంలో నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, భూక్యా లలిత, విజయ, సరోజిని, రమాదేవి, వినోద, సునీత, అరుణ పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం

సారపాక, ఆగస్టు 17: బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, అటెండర్ నాగేశ్వరరావును ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షత శనివారం సత్కరించారు. తహసీల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు సేవలందించి అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం బోర్ మెకానిక్ వెంకటరెడ్డిని కూడా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌శర్మ సూపరింటెండెంట్ రవీందర్(రవి), సీనియర్ అసిస్టెంట్ రఘుకుమార్, టైపిస్ట్ మాధవి, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, పలు పార్టీల నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులను సన్మానిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, సిబ్బంది

గుట్కాలు పట్టివేత

పాల్వంచ రూరల్, ఆగస్టు 17: మండలంలోని జగన్నాథపురంలో కిరాణా దుకాణాలను రూరల్ పోలీసులు శనివారం తనిఖీ చేశారు. పాటి వీరభద్రం షాపు నుంచి రూ.2,400 విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీనపర్చుకుని, కేసు నమోదు చేశారు.

బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఇల్లెందు రూరల్, ఆగస్టు 17: ఇంజినీరింగ్ మంథనిలో బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం రెండో విడత, చివరి విడత కౌన్సెలింగ్‌కు సింగరేణి అధికారులు, ఉద్యోగుల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం తెలిపారు. మైనింగ్ 32, సివిల్ 33, మెకానికల్ 33, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ 32, కంప్యూటర్ సైన్స్ 10, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ 11,అధికారుల, ఉద్యోగులకు పిల్లలకు 11సీట్లు వివిధ విభాగాల్లో కేటాయించారన్నారు. మంథని యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ ఆవరణలో ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు.

అశ్రునివాళి
మీరు మాకు భౌతికంగా దూరమైనా మీ స్మృతులు ఎన్నటికీ మరువలేనివి మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
మీ అత్యంత ఆప్తమిత్రుడు: కందిమళ్ల బుచ్చి లింగయ్య
దుగినేపల్లి గ్రా., పినపాక మం., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
కీ॥శే॥ పాడి దామోదర్ రెడ్డి గారు
మరణం: 06-08-2024
పెద్దకర్మ: 18-08-2024 ఆదివారం రోజు టి.కొత్తగూడెం గ్రామం, పినపాక మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు

అశ్రునివాళి
మీరు మాకు భౌతికంగా దూరమైనా మీ స్మృతులు ఎన్నటికీ మరువలేనివి మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్గవ్ ఆటో మొబైల్స్
శ్రీ॥ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మణుగూరు
నాసిరెడ్డి సాంబశివరెడ్డి
జాతీయ మిల్లర్స్ డైరెక్టర్ (టి.కొత్తగూడెం)
తొండపు నరేష్‌రెడ్డి
కీ॥శే॥ పాడి దామోదర్ రెడ్డి గారు
మరణం: 06-08-2024
టి.కొత్తగూడెం గ్రామం, పినపాక మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

బిజినెస్ ఆఫర్
★ఎటువంటి పెట్టుబడి లేకుండా లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు జాయిన్ చేపించడం ద్వారా పార్ట్ టైం ఆదాయం కావాలనుకులే వారు సంప్రదించగలరు.
డి.వెంకటేశ్వర్లు, సెల్: 9581575356
KMM-

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
★I, TALLURI VIJAYA LAKSHMI (OLD NAME) R/O. H.NO.20-5-143/11, CONTRACTORS COLONY, PALWANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELAGANA. CHANGED MY NAME AS BODEPUDI VIJAYALAXMI (NEW NAME). W/O. TALLURI PADMANABHAM.
Kmm

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు

రామయ్య సన్నిధిలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు

రామయ్య సన్నిధిలో సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాశ్

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 17: భద్రాచలం సీతారామచంద్ర స్వామిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, హైదరాబాద్ జోన్ సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాశ్ శనివారం కుటుంబ సమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీతాయారు అమ్మవారిని, అభయాంజనేయస్వామిని దర్శించి పూజలు చేశారు. నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషవస్త్రాలు, రామయ్య తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 17: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం, సాయంత్రం హవనాలను జరిపారు. ఈఉత్సవాలు సోమవారంతో ముగియనుండటంతో ప్రత్యేక స్నపనం, ఇతర పూజలు జరపనున్నట్లు వైదిక కమిటీ బాధ్యులు తెలిపారు.

రామాలయంలో గోదానానికి వితరణ

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 17: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలోని గోదానం నిమిత్తం గుంటూరు మేడికొండూరు గ్రామానికి చెందిన ఆచంటి హరికృష్ణ స్వామివారి గోదానం నిమిత్తం రూ.లక్ష ఆలయ అధికారులకు శనివారం అందజేశారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు వారికి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

ఆస్పత్రిలో వసతుల కల్పనకు కృషి చేస్తా..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 17: ఆసుత్రికి కావాల్సిన సౌకర్యాలను నివేదిక రూపంలో అందిస్తే మంత్రి, కలెక్టర్‌తో మాట్లాడి అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ఈ నెల 14న నమస్తే తెంగాణలో వచ్చిన 'పేటలో ఒకే బెడ్‌పై ఇద్దరికి చికిత్స' అనే కథనానికి స్పందనగా శనివారం ఎమ్మెల్యే అశ్వారావుపేట సీహెచ్‌సీ వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో వసతులపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఆసుపత్రికి ఏ వసతులు కావాలన్నా.. నివేదిక రూపంలో ఇవ్వాలని, అన్ని సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు సూపరింటెండెంట్ రాధారుక్మిణితో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల మెనూలో నాణ్యత పాటించాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 17: విద్యార్థినులకు అందించే మెనూలో నాణ్యత పాటించాలని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి అన్నారు. జడ్జి శనివారం పట్టణ పరిధిలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అనంతరం వార్డెన్‌తో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంపల్లి ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తీక్, ప్రిన్సిపాల్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో అక్రమాలు

చండ్రుగొండ, ఆగస్టు 17: ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు బోగి కృష్ణ ఆరోపపించాడు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సామాజిక తనిఖీల్లో అవినీతి బయటపడినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం వెనుక ఉన్నతాధికారుల పాత్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. భూక్యా కుమార్‌నాయక్, గుగులోత్ శ్రీనివాస్‌నాయక్, మోహన్‌నాయక్, మరకాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 17: విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలను అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల, కళాశాలలో ఫ్రెషర్స్ డే

పాల్వంచ రూరల్, ఆగస్టు 17: మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే జరిగింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలికారు. ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమణ, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి గిరిజన దర్బార్ రద్దు

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 17: భద్రాచలంలోని ఐటీడీఏ గిరిజన భవన్‌లో సోమవారం జరిగే గిరిజన దర్బార్‌ను రద్దు చేసినట్లు ఐటీడీఏ పీవో బీ రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రక్షాబంధన్ ఉండడంతో యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా దర్బార్‌ను రద్దు చేశామని, ఈ విషయాన్ని గమనించి అర్జీలు సమర్పించేందుకు ఐటీడీఏ కార్యాలయానికి ఎవరూ రావొద్దని తెలిపారు.

నేడు పద్మశాలి సంఘం ఎన్నికలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 17: తెలంగాణ పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్ష స్థానానికి ఆదివారం ఎన్నికలు ఉంటాయి. వీటి నిర్వహణకు బాధ్యుడిగా సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లును రాష్ట్ర బాధ్యుడు రావిలా నరసయ్య నియమించారు. కొత్తగూడెం భజన మందిర్ పక్కనున్న పద్మశాలీ సంఘం భవనంలో ఉదయం 7.00నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయి. కొత్తగూడెం బూత్-1కు పుట్టా శంకరయ్యను, ఇల్లెందు బూత్-1కు బొద్దుల శ్రీనివాస్‌ను రాజమల్లు నియమించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

దమ్మపేట, ఆగస్టు 17: దమ్మపేట మండలంలో కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ రెండో రోజు శనివారం సైతం సాగింది. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలోని గ్రామాల్లోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు వాహనాల లక్కీడ్రా

ఇల్లెందు రూరల్, ఆగస్టు 17: ఈ నెల 19వ తేదీన సింగరేణి ఆధ్వర్యంలో వాహనాల లక్కీ డ్రా తీయనున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం తెలిపారు. అద్దె వాహనం కోసం జూలై నెలలో దరఖాస్తు చేసుకున్న భూ నిర్వాసితులకు ఈ నెల 19వ తేదీన లక్కీడ్రా నిర్వహిస్తామని, జీఎం కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి టెండర్లు వేసిన అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

మండలంలో 776 మందికి రుణమాఫీ

దమ్మపేట, ఆగస్టు 17: దమ్మపేట మండలంలో మూడో విడతలో మొత్తం 776 మంది రైతులకు రూ.8.318 కోట్లు రుణమాఫీ అయ్యింది. మూడో విడత రుణమాఫీ ఆగస్టు 15వ తేదీన ప్రకటించినప్పటికీ శనివారం రైతులకు సామాజిక మాధ్యమాల ద్వారా అందుబాటులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు విడతల్లో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ మూడో విడతలో మాఫీ అయిన జాబితాలో సైతం రూ.లక్ష లోపు వారు వుండడం గమనార్హం.

నిత్యాన్నదానానికి విరాళం

పాల్వంచ రూరల్, ఆగస్టు 17: మండలంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో త్వరలో చేపట్టనున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన భక్తుడు అమరనేని కోటేశ్వరావు శనివారం రూ.5,00,116కు చెక్కును అందించారు. దీనిని ఆలయ కార్యాలయంలో ఈవో రజనీకుమారి స్వీకరించి రశీదు ఇచ్చారు.

సైబర్ నేరాలపై అవగాహన

పాల్వంచ రూరల్, ఆగస్టు 17: సైబర్ నేరాలపై కిన్నెరసాని రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి.సురేష్ శనివారం స్థానికులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు ఎలా వల విసురుతారో, అందులో పడకుండా ఎలా తప్పించుకోవాలో, ఎంత అప్రమత్తంగా ఉండాలో వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను కూడా వివరించారు.

ఆలయ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

పాల్వంచ, ఆగస్టు 17: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన కార్యవర్గ ఏర్పాటుకు అడహాక్ కమిటీని ఏర్పాటు చేసింది. సమావేశంలో నూకల రంగారావు, సామా మాసిరెడ్డి, శంకర్ మణి, కే.కోటి, జితేందర్, బీఎన్ చారి, గణపతి, ముదిగ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, హర్ష వర్ధన్, వాసు, పురుషోత్తం, తోలం కోటేశ్వరరావు, భద్రయ్య, నాగేశ్వరరావు, ప్రసాద్, మను, అభి, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ జారి వ్యక్తికి తీవ్రగాయాలు

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 17: పై అంతస్తు నుంచి కిందకు దిగే సమయంలో లిఫ్ట్ ఒకేసారి జారిపడంతో ప్రమాదవశాత్తు వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన భద్రాచలంలోని హరిత హోటల్‌లో శనివారం చోటుచేసుకున్నది. హైదర